అక్షర దర్బార్
voice of the people
www.aksharadarbar.com
వెల ₹5
శుక్రవారం 17, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :292 | పేజీలు :06

## నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి
# సంచలన నిర్ణయం



- 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్..
- మొన్న 8 మంది ఆరోగ్యశాఖ ఉద్యోగులపై వేటు
- సర్వత్రా చర్చనీయాంశంగా కలెక్టర్ నిర్ణయాలు

05

# అర్జున అవార్డు అందుకున్న దీప్తి

- రాష్ట్రపతి ముర్ము నుంచి స్వీకరించిన ఓరుగల్లు బిడ్డ
- అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

03





# ఆ ఆరుగురు ఎవరు ?

- ఎమ్మెల్యేలకే జిల్లా అధ్యక్ష బాధ్యతలు ?
- ఎమ్మెల్యేలు లేని జిల్లాల్లో మాజీలకు పదవులు !
- కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం !
- సీనియర్ నేతల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే చర్యలు
- ఎమ్మెల్యేలకు పదవులిస్తేనే పార్టీకి ఊపు వస్తుందంటూ అంచనా..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు


డీసీసీ అధ్యక్షుల నియామకంపై కాంగ్రెస్ కసరత్తు తుది దశకు చేరింది. ఈ నెలాఖరున లేదా వచ్చే నెల మొదటి వారంలోగా కొత్త సారథులను ప్రకటించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బలమైన నాయకులను డీసీసీ ప్రసిడెంట్లుగా ఎంపిక చేయనున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి, క్యాడర్‌ను సమన్వయం చేయగలిగే వ్యక్తులను సెలక్ట్ చేయాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక ఆర్థికంగా బలంగా ఉండే వాళ్లను ఎంపిక చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలే జిల్లా అధ్యక్షులుగా ఉంటే పార్టీకి ఊపు వస్తుందని హైకమాండ్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతో జిల్లాల్లో ఎమ్మెల్యేలకే పార్టీ పగ్గాలు ఇచ్చేందుకు పీసీసీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు లేని చోట ఎమ్మెల్సీలకో, మాజీ ఎమ్మెల్యేలకో బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.

– అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- ఈ నెలాఖరుకు కొత్త డీసీసీ అధ్యక్షుల నియామకం
- తుది దశకు టీ పీసీసీ కసరత్తు

03

# ది గ్రేట్ రాజా!



- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతర
- పీఏసీఎస్ లు, బ్యాంకుల్లో రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్
- బ్యాంకుల్లో కుదవపడిన మార్టిగేజ్ భూములను సైతం రిజిస్ట్రేషన్
- మీడియేటర్ల ద్వారా అవగాహన ప్రకారం ఆర్థిక బెనిఫిట్
- పీడీఎస్ రైస్ బిజినెస్ దారులు, మొరం, ఇసుక మాఫియా నుంచీ ముడుపులు
- నిజాయితీ ముసుగుతో స్మూత్ గా ఓ తహసీల్దార్ అక్రమాల బాగోతం ఇది

06

ఆయన ఓ తహసీల్దార్. హనుమకొండ జిల్లాలోని ఓ బార్డర్ మండలంలో పనిచేస్తున్నారు. తన పేరుకు తగినట్టుగానే పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆర్థికంగా కాటేస్తున్నారు. అక్రమార్జనే తన లక్ష్యమైనప్పటికీ ఆ విషయం బయటకు కనపడకుండా నిజాయితీ పరుడిననే ముసుగుతో స్మూత్ గా ముడుపులను గుంజుతున్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో అధికారాన్ని క్యాష్ చేసుకున్నట్లు తెలిసింది. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘా(పీఏసీఎస్)లు, బ్యాంకుల్లో రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. లోను అలర్ట్ వస్తున్నప్పటికీ నిబంధనలను పక్కన పెట్టి తన స్వప్రయోజనాల కోసం రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. బ్యాంకుల్లో కుదువపడిన మార్ట్ గేజ్ భూములను సైతం రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారాల్లో మీడియేటర్ల ద్వారా డీల్ కుదుర్చుకుని అవగాహన మేరకు 'రాజు'లా ఫైనాన్షియల్ బెనిఫిట్ పొందుతున్నట్లు సమాచారం. శెత్వార్ వేరియేషన్, పార్టిషన్ డీడ్ రిజిస్ట్రేషన్లలో కూడా అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. అంతేకాదు పీడీఎస్ రైస్ బిజినెస్ చేసే వ్యక్తులు, మొరం, ఇసుక మాఫియా నుంచి కూడా ముడుపులు తీసుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.

– అక్షరదర్బార్, పరకాల



# క్రీడాస్ఫూర్తి ప్రదర్శించాలి

- గెలుపు ఓటములు కాదు ప్రతిభే ముఖ్యం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- హన్మకొండ జేఎన్ఎస్‌లో పోలీస్ స్పోర్ట్ మీట్ ప్రారంభం

05

శుక్రవారం
17.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# వదల బొమ్మాళీ వదలా..

- ఇతర ఏరియాలకు బదిలీ అయినా.. క్వార్టర్స్ ఖాళీ చేయని సింగరేణి ఉద్యోగులు
- భూపాలపల్లిలో పనిచేస్తున్న పలువురు కార్మికులకు దక్కని నివాస భాగ్యం
- చేతివాటంతో సమాచారం ఇవ్వకుండా దాస్తున్న సిబ్బంది

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి వదల బొమ్మాళీ వదల అన్న చందంగా కొందరు సింగరేణి ఉద్యోగులు వ్యవహరిస్తున్నారు. భూపాలపల్లి ఏరియా నుండి సింగరేణిలోని ఇతర ఏరియాలకు బదిలీ అయినప్పటికీ క్వార్టర్స్ ఖాళీ చేయకుండా ఉండిపోయారు. క్వార్టర్స్ ను ఏం చక్కగా అద్దెకిస్తూ ఉంటున్నారు. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ సింగరేణి అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు భూపాలపల్లి ఏరియాలో నివాస వసతి కోసం ఎదురుచూస్తున్న పలువురు సింగరేణి ఉద్యోగుల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇక్కడి నుండి ఇతర ఏరియాలకు బదిలీ అయిన వారు ఒకటి రెండు నెలలు సర్దుకునే దాకా భూపాలపల్లి లో తమకు కేటాయించిన క్వార్టర్స్ ను ఖాళీ చేయలేదంటే సరిపెట్టుకోవచ్చు. లేదా వారి కుటుంబ సభ్యులు నివాసం ఉంటే అభ్యంతరము ఇలా కాకుండా అధిక మొత్తంలో బదిలీ అయిన ఉద్యోగులు తమ క్వార్టర్లను తోటి కార్మికులకు లేదా కార్మికేతర్లకు ఏం చక్కగా అద్దెకిచ్చుకున్నారు. సింగరేణి ఇతర ఏరియాల కంటే భూపాలపల్లి ఏరియాలో గనులలో గ్రేడియంట్ ఎక్కువగా ఉంటుంది. భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న చాలామంది కార్మికులు క్వార్టర్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇతర ఏరియాలకు బదిలీ అయిపోయిన ఉద్యోగులు ఎప్పుడు క్వార్టర్స్ ఖాళీ చేస్తారా అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇతర ఏరియాలకు బదిలీ అయి సంవత్సరం గడుస్తున్న భూపాలపల్లి ఏరియాలో పనిచేసిన సమయంలో కేటాయించిన క్వార్టర్స్ ను మాత్రమే ఖాళీ చేయకుండా అద్దె రూపంలో అధిక మొత్తంలో డబ్బును దండుకుంటున్నారు. ఈ తతంగం అంతా తెలిసిన సింగరేణి సంస్థ సంబంధిత విభాగాల కొందరు ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి చూసి పర్సనల్ విభాగం అధికారులకు సమాచారం ఇవ్వడం లేదనే ఆరోపణలు భూపాలపల్లి ఏరియాలో నివాస వసతి కోసం ఎదురుచూస్తున్న కార్మికుల నుండి సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు చొరవ చూపి భూపాలపల్లి ఏరియా నుండి ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఉద్యోగులను వెంటనే సింగరేణి క్వార్టర్స్ ను ఖాళీ చేయించి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు సత్వరమే కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని భూపాలపల్లి ఏరియాలో క్వార్టర్స్ లేని కార్మికులు కోరుతున్నారు ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు ఈ దిశగా చర్యలు చేపడతారని ఆశిద్దాం.

## అద్దెకిస్తే చర్యలు తీసుకుంటాం

### భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి మారుతి

సింగరేణి సంస్థ సింగరేణి ఉద్యోగులకు కేటాయించిన సంస్థ క్వార్టర్స్ ను అద్దెకివ్వడం సంస్థ నిబంధనలకు విరుద్ధం అలా ఎవరైనా తమకు కేటాయించిన క్వార్టర్స్ ను ఎవరికైనా సరే అద్దెకిస్తే చర్యలు తీసుకుంటాం. క్వార్టర్స్ అద్దెకిచ్చిన ఉద్యోగులకు పీనల్ రెంట్ కట్ చేస్తాం, చార్జి షీట్ కూడా ఇస్తాం .. ఇతర ఏరియాలకు బదిలీ అయిన ఉద్యోగస్తులు అద్దెకు ఇవ్వకుండా తమ కుటుంబ సభ్యులు ఉంటే ఉండవచ్చు. ఎవరికైనా సరే అద్దెకిస్తే మాత్రము కచ్చితంగా చర్యలు తీసుకుంటాం. అద్దెకిచ్చిన ఉద్యోగుల సమాచారాన్ని తమకు నేరుగా కలిసి చెప్తే చర్యలు తీసుకుంటాం. ఈ విషయమై ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారి పేర్లను కూడా గోప్యంగా ఉంచుతాం.



ఆర్ ఐ శ్యాంనాయక్



సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తివారి

# పాపం పండింది

- ఏసీబీ వలలో ఇద్దరు లంచగొండి అధికారులు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన డిండి ఆర్ఐ ,
- కోఠి ఈఎన్‌టీ హాస్పిటల్ సీనియర్ అసిస్టెంట్

అక్షరదర్బార్, హైదరాబాద్: ఏసీబీ వలకు ఇద్దరు అవినీతి అధికారులు చిక్కారు. రూ. 5 వేలు లంచం తీసుకుంటూ నల్లగొండ జిల్లా డిండి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌నాయక్, రూ. 3 వేలు పుచ్చుకుంటూ కోఠి ఈఎన్‌టీ దవాఖాన సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తివారి అవినీతి నిరోధక శాఖకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కల్యాణలక్ష్మి చెక్కు మంజూరు కోసం డిండి ఆర్ ఐ శ్యామ్‌నాయక్ రూ. 10 వేలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో ఇవాళ ఆయన ఇంట్లోనే రూ. 5 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం ఇంట్లో సోదాలు నిర్వహించి ఆర్ ఐని అరెస్ట్ చేసి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. గతంలో 2020లో ఏపీపల్లి మండలంలో పనిచేసిన సమయంలో సస్పెండ్ అయ్యారు. ఇక హైదరాబాద్‌లోని కోఠి ఈఎన్‌టీ దవాఖానలో సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తివారి రిటైర్మెంట్ బెనిఫిట్ ఫైల్స్‌పై సంతకంచేసేందుకు నుంచి రూ. 20 వేలు డిమాండ్ చేయగా బాధితుడు ఇప్పటికే రూ. 17 వేలు అందజేశాడు. మిగిలిన రూ. 3 వేల కోసం డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించాడు. ఈక్రమంలోనే ఇవాళ నగదు తీసుకుంటుండగా వలపన్ని పట్టుకున్నారు.

# పరకాలలో వీధి కుక్కల స్వైర విహారం..

## ఒకే రోజు ఐదుగురిని కరిచిన కుక్కలు..

## కుక్కల దాడిలో చెయ్యి విరిగిన మహిళ.

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో వీధి కుక్కలు ఎక్కడ చూసినా కుప్పలు కుప్పలుగా కనపడుతున్నాయి. ఒంటరిగా వెళుతున్న పట్టణవాసులపై వెంబడిపడి కరచిన సంఘటనలు కనబడుతున్నాయి. గురువారం రోజు పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో వీధి కుక్కలు ఐదుగురిని కరవడం జరిగింది. అందులో ఒక మహిళను వెంబడిపడి కారవడంతో మహిళ కింద పడి ఆమె చేయి విరిగిందని పలువురు పేర్కొంటున్నారు. పరకాల పట్టణంలో ఏ కాలనీలో వెళ్ళిన కుక్కల బెడద ఉందని పట్టణవాసులు భయపడుతున్నారు. తమ పిల్లలను బయటకు పంపాలంటే భయపడుతున్న పట్టణవాసులు. అధికారులు స్పందించి కుక్కలను పట్టుకోవాలని పలువురు పేర్కొంటున్నారు.

# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్



అక్షర దర్బార్,రేగొండ :అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు మాటూరి సతీష్ డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం వారు మండలంలోని కోటంచ గ్రామంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి అనంతరం మాట్లాడారు.పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని, చాలామంది నిరుపేదలకు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం లు ఇస్తామని మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయకుండానే నిరుపేదలైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలని, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు చేరే విధంగా సర్వే జరగాలని, పేదలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బోగిరి నితిన్, నాయకులు పెండెల రాజు, రాజకుమార్, అఖిల్, పాణి, శివ, రమేష్ లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డిజిటల్ అరెస్టులు ఉండవు
- భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: ఇటీవల వివిధ ప్రభుత్వ ఏజెన్సీల పేరుతో డిజిటల్ అరెస్ట్ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదని, ప్రజలు ఎవరూ డిజిటల్ అరెస్ట్ ను నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల,వివిధ రకాల పేరుతో సులభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ఆశచూపి మోసం చేస్తున్నారని, మొబైల్‌కు వచ్చిన ఓటీపీ ఎవరికి చెప్పొద్దనీ, అనవసర సమయాల్లో ఇంటర్నెట్ ఆఫ్ చేయడం మంచిదనీ, గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింకులను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదనీ, అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించుకోవాలని ఎస్పి సూచించారు. అలాగే



సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు అప్‌లోడ్ చేయవద్దనీ అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండాలంటే అప్రమత్తతే ఆయుధమని ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, వ్యక్తిగత ఈమెయిల్, వాట్సాప్లలో వచ్చే అనుమానస్పద లింకులు సందేశాలతో స్పందించవద్దని, ఎక్కువ డబ్బు ఆశ చూపే వారిపట్ల అలర్ట్ గా ఉండాలని, ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ దర్యాప్తు సంస్థల పేరుతో ఎవరైనా వీడియో కాల్ లలో భయపెడితే భయపడద్దని, నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఎలాంటి నేరంలోనైనా డిజిటల్ అరెస్టులు ఉండవని, అలా ఎవరైనా బెదిరించారంటే, మోసం చేస్తున్నట్టే అని, అయితే ఏ పరిస్థితుల్లోనూ నగదును ఇతరుల ఖాతాలోకి బదిలీ చేయొద్దన్నారు. సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా పోలీసులు గ్రామాల్లో, పాఠశాలు, కళాశాల్లో అవగాహన కల్పిస్తున్నారనీ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి వచ్చే అవకాశం ఉందని, సైబర్ నేరానికి గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఎస్పి సూచించారు.

# ఆ ఆరుగురు ఎవరు?

## ఈనెలాఖరుకు కొత్త డీసీసీ అధ్యక్షుల నియామకం

- తుది దశకు టీ పీసీసీ కసరత్తు
- ఎమ్మెల్యేలకే జిల్లా అధ్యక్ష బాధ్యతలు ?
- ఎమ్మెల్యేలు లేని జిల్లాల్లో మాజీలకు పదవులు !
- కాంగ్రెస్ హైకమాండ్ కీలక నిర్ణయం !
- సీనియర్ నేతల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే చర్యలు
- ఎమ్మెల్యేలకు పదవులిస్తేనే పార్టీకి ఊపు వస్తుందంటూ అంచనా..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: డీసీసీ అధ్యక్షుల నియామకంపై కాంగ్రెస్ కసరత్తు తుది దశకు చేరింది. ఈ నెలాఖరున లేదా వచ్చే నెల మొదటి వారంలోగా కొత్త సారథులను ప్రకటించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బలమైన నాయకులను డీసీసీ ప్రసిడెంట్లుగా ఎంపిక చేయనున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి, క్యాడర్‌ను సమన్వయం చేయగలిగే వ్యక్తులను సెలక్ట్ చేయాలని పార్టీ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక ఆర్థికంగా బలంగా ఉండే వాళ్లను ఎంపిక చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యేలే జిల్లా అధ్యక్షులుగా ఉంటే పార్టీకి ఊపు వస్తుందని హైకమాండ్ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పెద్దల ఆదేశాలతో జిల్లాల్లో ఎమ్మెల్యేలకే పార్టీ పగ్గాలు ఇచ్చేందుకు పీసీసీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు లేని చోట ఎమ్మెల్సీలకో, మాజీ ఎమ్మెల్యేలకో బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తున్నట్లు సమాచారం.

### వారికే ప్రాధాన్యం..

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లే నాయకులను ఎంపికచేయనున్నారు. సర్కార్ అమలుచేస్తున్న స్కీంలు, ప్రోగ్రాంలను పార్టీ ద్వారా జనాల్లోకి విస్తృతంగా వెళ్లేలా జిల్లా అధ్యక్షులు పనిచేయాల్సి ఉంటుంది. అంతేగాక మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పార్టీ కోసం పనిచేస్తున్న లీడర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి. పీసీసీ నుంచి వచ్చిన ఆదేశాలను జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులతో సమన్వయంతో ఇంప్లిమెంట్ చేయాలి. పాత, కొత్త నేతల మధ్య విభేదాలు లేకుండా చర్యలు తీసుకోవాలి. వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తాగల నేతలనే డీసీసీ అధ్యక్షులుగా ప్రకటించనున్నారని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నేతల ఫీడ్‌బ్యాక్ ఆదారంగా డీసీసీ అధ్యక్షులకు ఎమ్మెల్యేలే సరైనవాళ్లంటూ పీసీసీ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలకు పదవులు ఇవ్వడం ద్వారా ఆ పోస్టు ప్రయారిటీ పెరుగుతుందనేది కొందరి వాదన కాగా ఈ విధానం ఫాలో అయితే డీసీసీ పీఠాలపై ఆశలు పెట్టుకున్న కొందరు కీలక నేతలు అసంతృప్తికి గురయ్యే ప్రమాదం ఉన్నదని పార్టీలో డిస్కషన్ జరిగింది. ఈ అన్ని అంశాలను భేరీజు వేసుకున్న పీసీసీ చివరికి ఎమ్మెల్యేలకే డీసీసీ పగ్గాలు ఇచ్చేందుకు డిసైడైనట్లు తెలుస్తోంది.

### ముందుకొస్తారా..?

కొన్ని జిల్లాల్లో పార్టీ పగ్గాలు చేపట్టేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రావడంలేదని చర్చ జరుగుతోంది. మరి కొన్ని జిల్లాల్లో ఇద్దరు, ముగ్గురు ఎమ్మెల్యేలుండటంతో వారిలో ఎవరిని ఎంపికచేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి జిల్లాలోని వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్ లాంటి జిల్లాల్లో ముగ్గురు, ఇద్దరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట మూడు నియోజకవర్గాల్లోనూ ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలే ఉన్నారు. ఇక హన్మకొండ జిల్లాలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఇద్దరు, మానుకోట జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో ఇద్దరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నారు. అదేవిధంగా జనగామ జిల్లాలో జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గాలుండగా ఈ జిల్లానుంచి యశస్వినిరెడ్డి, కడియం శ్రీహరి అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఇక ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఒక్కరే అధికార పార్టీ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 11 మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలండగా వీరిలో నుంచి ఆరు జిల్లాలకు ఆరుగురు ఎమ్మెల్యేలను డీసీసీ అధ్యక్షులుగా ప్రకటించనున్నారనే టాక్ వినిపిస్తోంది. దీంతో ఎవరు ఆ ఆరుగురు అన్న చర్చ పార్టీలో జోరందుకుంది.



# నిలదీయండి

- ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులకు బుద్ధిచెప్పాలి
- ఆరు గ్యారెంటీలని చెప్పి అర గ్యారెంటీనే అమలు చేశారు
- మహిళలు, రైతులను మోసగించిన రేవంత్‌రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బీఆర్ఎస్ రైతు సభ

అక్షరదర్బార్, రంగారెడ్డి: రాష్ట్రంలో ఏ ఒక్క ఊరిలోనైనా వంద శాతం రుణమాఫీ అయిందని రాసిస్తే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మంతా రాజీనామా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్‌తోపాటు అధికార కాంగ్రెస్‌పై నిప్పులుచెరిగారు. తెలంగాణ ప్రజలను రేవంత్ సర్కార్ మోసం చేసిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు ఇచ్చి.. అర గ్యారెంటీ మాత్రమే అమలు చేస్తున్నారన్నారు. కేవలం ఫ్రీ బస్సుతో సరిపెట్టారని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలను రైతులు నిలదీయాలన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని చెప్పి.. మోసం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రతి మహిళకు రేవంత్ రూ.30 వేలు బాకీ పడ్డారని.. రూ.30 వేలు ఇస్తేనే ఓటేస్తామని మహిళలు నిలదీయాలని మాజీ మంత్రి అన్నారు. ఎన్నికలప్పుడు రూ.7600 కోట్లు రైతుబంధు వేసేందుకు తాము సిద్ధమైతే ఈసీకి లేఖ రాసి రైతు బంధును వేయనీయకుండా అడ్డుకున్నారన్నారు. యాసంగి పంట సమయంలో రైతుల కోసం రూ.7600 కోట్లు పెడితే.. రేవంత్ ప్రభుత్వం వచ్చాక నాట్లు వేసే సమయంలో కాకుండా.. పార్లమెంటు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రైతుల ఖాతాలో వేశారని విమర్శించారు. ఒక్కసారి మాత్రమే కేసీఆర్ ఇచ్చిన డబ్బులను రైతు భరోసా కింద వేశారని.. ఆ తరువాత రైతు భరోసా ముచ్చటే లేదన్నారు. ఖచ్చితంగా జనవరి 26న రైతులకు ఇస్తానన్న రైతు భరోసాను ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. అది కూడా రూ.12 వేలు కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ.15 వేలను రైతుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.



# అర్జున అవార్డు అందుకున్న దీప్తి

అక్షరదర్బార్, వరంగల్: పారిస్ పారాలింపిక్స్ పతక విజేత, తెలంగాణ క్రీడారత్నం, ఓరుగల్లు ముద్దబిడ్డ దీప్తి జీవాంజి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో నేడు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించారు. వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్ లో బ్రాంజ్ మెడల్ గెలిచిన విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్ లో 55.82 సెకన్‌లలో రేస్ ని కంప్లీట్ చేసి దీప్తి కాంస్య పతకం కొల్లగొట్టింది. ఈ సందర్భంగా దీప్తికి అభినందనలు వెల్లువెత్తాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నర్సంపేట అభివృద్ధిపై మాట్లాడే హక్కు

# బీఆర్ ఎస్ పార్టీకి లేదు

### పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్



అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట అభివృద్ధిపై మాట్లాడే హక్కు బీ ఆ ర్ ఎస్ పార్టీకి,నాయకులకు లేదని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో జరిగిన సమావేశంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని విషయాన్ని గ్రహించాలన్నారు.పట్టణ అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని 5 సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్న నువ్వు పట్టణ ప్రజల మధ్య చర్చకు రావాలని అన్నారు. నీవు చేసిన అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు, రోడ్లుగాని, కమిటీ హాల్ గాని, మోడల్ మార్కెట్ గాని, నాన్ వెజ్ మార్కెట్ గాని, పాకాల ఆడిటోరియం గాని, ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని ,నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లిన చరిత్ర నీది కదా అన్ని అన్నారు. పెద్ది మెప్పు పొందడం కోసం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే చోటామోటా లీడర్లు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పూర్తి చేస్తున్నామన్నారు. ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ




అక్షర దర్బార్,తొర్రూరు : పెద్ద వంగర మండల కేంద్రానికి చెందిన చేవిగోని రాములు మరియు కుక్కల ఐలమ్మలు ఇటీవలే అనారోగ్యంతో మరణించగా, విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు, యూత్ విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం
17.01.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక




# కిరాయిలు పెంచే వరకు సమ్మె..

- డీజిల్ ఇతర నిర్వహణ ఖర్చులు పెరిగాయి
- కిస్తీలు కట్టలేక అప్పుల పాలు అవుతున్నాం
- కొందరు లారీ యజమానులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి
- కోల్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు మొండిగా వ్యవహరించడం సరికాదు
- అవసరమైతే జీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం
- ఇక్కడ సమస్య పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా బొగ్గు లారీల సమ్మె జరగనుంది
- ఎమ్మెల్యే, జీఎం చొరవ చూపి కిరాయిలు పెంచే విధంగా చూడాలి
- లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల చంద్రయ్య

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కోల్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు కిరాయిలు పెంచే వరకు లారీల సమ్మెను విరమించబోమని అవసరమైతే మరింత ఉధృతం చేస్తామని ది కాకతీయఖని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (భూపాలపల్లి) అధ్యక్షులు మేకల చంద్రయ్య స్పష్టం చేశారు. శుక్రవారం భూపాలపల్లిలోని లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రయ్య మాట్లాడుతూ రెండేళ్ల కిందట లీటర్ కు రూ .60 ఉన్న డీజిల్ ధర నేడు రూ. 94 కు పెరిగిందని, అదేవిధంగా విడిభాగాలు, ఇంజన్ ఆయిల్, తదితర నిర్వహణ ఖర్చులు అధికంగా పెరిగాయని, దానికి అనుగుణంగా కిరాయిలు పెంచాలని కోల్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ భూపాలపల్లి వారిని సమ్మెకు ముందే మేము కలిసి కోరడం జరిగిందని, వారు మా విన్నపాన్ని పట్టించుకోకపోవడంతో ఈ నెల10వ తేదీ నుండి లారీ యజమానులు నిరవధిక సమ్మె చేయడం జరుగుతుందని అన్నారు. నిర్వహణ భారము పెరగడంతో కిస్తీలు కట్టలేక లారీ యజమానులు అప్పుల పాలవుతున్నారని, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఒప్పంద గడవు ముగిసి నెలలు గడుస్తున్న కిరాయిలు పెంచకుండా కోల్డ్ ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలు మొండిగా వ్యవహరిస్తున్నాయని చంద్రయ్య దుయ్యబట్టారు. సమ్మె విరమించకుంటే జి5 బొగ్గును ఉప్పల్ కు రవాణా చేసుకుంటామని సింగరేణి అధికారులు చెప్తున్నారని ఇది ఎంత మాత్రం భావ్యం కాదని, లారీ యజమానులు 80 శాతం మంది సింగరేణి భూ నిర్వాసితులేనని ఈ విషయము కూడా సింగరేణి యాజమాన్యం పరిగణలోకి తీసుకోవాలని చంద్రయ్య కోరారు.సిమెంట్ అల్యూమినియం తదితర పరిశ్రమలకు రవాణా జరిపే జి 5 బొగ్గుకు టన్నుకు ఒక్కంటికి రూ.300, బ్రిక్స్ టన్నుకు ఒక్కంటికి రూ 400 చొప్పున కిరాయిలు పెంచాలని చంద్రయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న మిగతా 10 డివిజన్ల లారీ అసోసియేషన్ నాయకులు ఫోన్ చేస్తున్నారని సమస్య పరిష్కరించక పోతే సింగరేణి వ్యాప్తంగా లారీల సమ్మె చేద్దామని చెప్తున్నారని చంద్రయ్య తెలిపారు. ఇరు వర్గాలను పిలిపించి సమస్య పరిష్కరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును జిఎం రాజేశ్వర్ రెడ్డిని అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రయ్య కోరారు.

# 25న సీపీఐ శతజయంతి ఉత్సవాలు

అక్షర దర్బార్, కేసముద్రం: జనవరి 25న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల కేంద్రంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా విజయ సారధి మాట్లాడుతూ నాటి హైదరాబాద్ సంస్థానంలో నిజాం రజాకార్లు దొరలు, దేశ్ ముఖ్ లు సాగించిన అనాగరిక పాలనపై భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చింది సిపిఐ పార్టీ అని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు అవుతున్న సందర్భంగా ఈనెల 25న మహబూబాబాద్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,సహాయ కార్యదర్శి మంద భాస్కర్,వరిపల్లి వెంకన్న,మడత నారాయణ,చొప్పరి వెంకటయ్య,చక్రు దాసరి సాయిలు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి



విద్యార్థికి ల్యాప్ టాప్ అందజేస్తున్న అవియుక్త్ రెడ్డి

# పేద విద్యార్థికి అండగా దొంతి అవియుక్త్ రెడ్డి

## రూ.55 వేల విలువైన ల్యాప్ ట్యాప్ అందజేత

అక్షరదర్బార్, దుగ్గొండి : ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద విద్యార్థికి యువ నాయకుడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డి అండగా నిలిచారు. ఉన్నత చదువుల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద విద్యార్థికి కాంగ్రెస్ యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి రూ.55 వేల 990 విలువ గల ల్యాప్ ట్యాప్ అందజేసి మనోధైర్యాన్ని కల్పించాడు. వివరాల్లోకి వెళ్తే బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన సన్నీ ఏపీలోని తాడేపల్లిగూడెం ఎన్ఐటీలో సివిల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చెన్నారావుపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మంతెన సన్నీ తండ్రి ప్రబుదాస్ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి తన కుటుంబ ఆర్థిక పరిస్థితిని చెప్పగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి మనోధైర్యాన్ని కల్పించారు. తన కుమారుడు దొంతి అవియుక్త్ రెడ్డితో ల్యాప్ టాప్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాధావత్ రాజేందర్, కొర్ర మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులు గడిచినా అందని ధాన్యం బోనస్



అక్షర దర్బార్,శాయంపేట : నెల రోజులు గడిచినా కూడా ధాన్యం బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని సూర్య నాయక్ తండ గ్రామానికి చెందిన మాలోతూ తిరుపతి అనే రైతు సూర్యనాయక్ తండా గ్రామంలో ఓడిసిఎంఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న సెంటర్ కు సన్న రకం ధాన్యం దాదాపుగా 36 బస్తాలు అనగా 18 క్వింటాళ్లు విక్రయించడం జరిగింది. సన్న రకం దాన్యం విక్రయించి నెల రోజులు గడిచినా కూడా బోనస్ డబ్బులు మాత్రం కొందరికి ఇంకా అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి పెట్టుబడి కోసం డబ్బులు లేవని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రావాల్సిన బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

## గవర్నమెంట్ ను అడగండి

సన్న రకం ధాన్యానికి బోనస్ డబ్బులు పడలేదు అని రైతులు మండలంలోని ఓ సెంటర్ ఇన్చార్జికి సంప్రదించగా బోనస్ డబ్బులు కావాలి అంటే అడగాల్సిందీ.మాకు కాదని గవర్నమెంట్ ని అడగండి మా దగ్గర ఏమీ ప్రాబ్లం లేదు. గవర్నమెంట్ బోనస్ డబ్బులు ఇవ్వకపోతే మేమేం చేస్తాం అంటూ ఓ సెంటర్ ఇన్చార్జి రైతులతో సమాధానం ఇస్తున్నట్లు సమాచారం...

# వైన్స్ షాపులను తొలగించాలి

## ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అక్షర దర్బార్,శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ వైన్స్, కొప్పుల గ్రామంలోని శ్రీ సాయి వైన్స్ లను వెంటనే తొలగించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం పరకాల ఎక్సైజ్ సీఐ తాతాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా బహిరంగ ప్రదేశాల్లో వైన్స్ షాపులు పెట్టి నడుపుతున్నారన్నారు. దీనివల్ల మందు బాబులు నటి రోడ్డుపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తున్నారని వాపోయారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొచ్చు ఈశ్వర్, గణేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రిలో ఎమ్మెల్యే జీఎస్సార్ పూజలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్ర వారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు – పద్మ దంపతులు ఉత్తర ద్వారం గుండా వెళ్ళి దర్శించుకున్నా రు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఎమ్మెల్యే దంపతులకు అర్చకులు వేదాశీర్వచన మండపంలో ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్ దంపతులు

# ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్

- పార్లమెంట్ సమావేశాల తేదీలు ఖరారు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు సెషన్స్

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు పార్లమెంట్ బడ్జెట్ సెషన్స్ జరగనున్నాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సవంత్సరం బడ్జెట్ను పార్లమెంట్లో కేంద్రం ప్రవేశ పెట్టబోతున్నది. మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈనెల 31న పార్లమెంట్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న సెలవు ఉండనున్నది. ఈ మేరకు ఇవాళ సాయంత్రం కేంద్రం అధికారిక ప్రకటన విడుదలచేసింది.

# వరంగల్ లో చైన్ స్నాచింగ్

- మహిళ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలు గొలుసు చోరీ
- కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో దొంగలు పేట్రేగి పోయారు. ఒంటరి మహిళను టార్గెట్ చేసి చైన్ స్నాచింగ్‌కు తెగబడ్డారు. నగరంలోని గిర్మాజీపేట రాధిక థియేటర్ సమీపంలో ఈ రోజు జరిగిన ఘటన కలకలంరేపింది. సూర్యదేవర లక్ష్మి మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలు గొలుసు దొంగిలించి పరారయ్యారు కేటుగాళ్లు. బాధితురాలు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్రమత్తమైన పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు. దొంగల కోసం వేట కొనసాగిస్తున్నారు.

## మాజీ మంత్రి పొన్నాల ఇంట్లో చోరీ..

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటనపై మాజీ మంత్రి దంపతులిద్దరు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ.లక్షన్నరతోపాటు భారీగా ఆభరణాలు తస్కరణకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంట్లో పని మనుషులతోసహా ప్రతి ఒక్కరినీ విచారించి పూర్తి వివరాలు సేకరిస్తామని పోలీసులు తెలిపారు. ఇప్పటికే సీసీ కెమెరాల ఆధారా



లతో గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు.



# వైభవంగా సరస్వతి పుష్కరాలు..

- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, కాటారం : పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఫిబ్రవరి 7, 8, 9 తేదీల్లో జరిగే మహా కుంభాభిషేకం, మే నెలలో జరిగే సరస్వతి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కాళేశ్వరంలో కుంభాబీషేకం, సరస్వతి పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధిపై ఈవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా కుంభాభిషేకానికి సుమారు 20వేల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.




# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని మర్రిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కముడి సదానందం కుమారుడు రమణకుమార్ కుటుంబాన్ని నర్సంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డ్యాగం శివాజీ పరామర్శించి 50కేజీల బియ్యం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# గీత కార్మికుడి కుటుంబానికి పరామర్శ..

అక్షర దర్బార్, తొర్రూరు : మండలంలోని నాంచారి మడూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కేసాగాని ఈరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, యూత్ నాయకులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న ఝాన్సీరెడ్డి

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- గెలుపు ఓటములు కాదు ప్రతిభే ముఖ్యం
- సీపీ అంబర్ కిషోర్ ఝా
- హన్మకొండ జేఎన్ఎస్ లో పోలీస్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

అక్షరదర్బార్, హన్మకొండ: విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్నా క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను శుక్రవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగనున్న ఈ పోలీస్ క్రీడల్లో తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఏర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో, వాలీబాల్ క్రీడలను సీపీ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా ఈ క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను అభినందించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు సంబంధించిన మూడు జోన్లతో పాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోటీ పడుతారన్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడాకారులు ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరగడంతోపాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని తెలిపారు. కార్యక్రమంలో డీసీపీలు రవీందర్, రాజ మహేంద్రనాయక్, అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్పీ పండరీ చేతన్ నితిన్‌తో పాటు ఏసీపీలు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




100 మంది పంచాయతీ కార్యదర్శుల

# సర్వీస్ బ్రేక్..

- నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి సంచలన నిర్ణయం
- మొన్న 8 మంది ఆరోగ్యశాఖ ఉద్యోగులపై వేటు
- సర్వత్రా చర్చనీయాంశంగా కలెక్టర్ నిర్ణయాలు

అక్షరదర్బార్, నల్గొండ: నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి మరో సంచలన నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. ఏకంగా 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కలెక్టర్ త్రిపాఠి తీసుకున్న ఈ నిర్ణయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నల్గొండ జిల్లా పరిధిలో పని చేస్తున్న పలువురు పంచాయతీ కార్యదర్శులు కొన్ని నెలలుగా విధులకు హాజరుకావటం లేదు. ఈ విషయం కలెక్టర్ త్రిపాఠి దృష్టికి చేరటంతో.. రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. మొత్తం 100 మంది పంచాతీయ కార్యదర్శులు గతేడాది జనవరి నుంచి డిసెంబర్ వరకు విధులకు హాజరుకాలేదని తేలింది. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే విధులకు గైర్హాజరైనట్టు తెలియటంతో.. చర్యలకు ఉపక్రమించారు. విధులకు రాని 100 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా.. వీళ్లందరినీ ప్రస్తుతం పని చేస్తున్న చోటు కాకుండా.. మరో చోటికి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కలెక్టర్ ఉత్తర్వులతో ఆయా పంచాయతీ కార్యదర్శులు కంగుతిన్నారు.

## 8 మంది ఉద్యోగులపై వేటు..

కాగా, ఇటీవల గుర్రంపోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిలాల్‌తోపాటు విధుల్లో ఉండాల్సిన ఎనిమిది మంది ఉద్యోగులు ఎలాంటి అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. ఒప్పంద ఉద్యోగులైన ఆరుగురిని విధుల నుంచి తొలగించారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఫార్మసిస్టు, అటెండర్‌ను సస్పెండ్ చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించడం తెలిసిందే.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



ములుగు అక్షర దర్బార్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదీ శనివారం జరగబోయే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశామని పరీక్షల నిర్వహణాధికారి జివివి సత్యనారాయణ తెలియజేశారు.వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన వివిధ పాఠశాలల నుండి తెలుగు,ఇంగ్లీష్ మీడియంల లో పరీక్ష రాయడానికి 112 మంది విద్యార్థులు హాజరవు తున్నట్లు తెలిపారు.ఉదయం పదకొండు గంటల 30 నిమిష ముల నుండి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషముల వరకు పరీక్షలు జరుగుతాయ న్నారు.విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.పాలేరు నవోదయ విద్యాలయానికి చెందిన రామ కృష్ణను పరీక్షల పర్యవేక్షణా ధికారిగా నియమించినట్లు తెలిపారు.పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ప్రత్యేక ఏర్పాట్లను సిద్ధం చేశామన్నారు.దూర ప్రాంత విద్యార్థులు శనివారం ఉదయం 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



# ది గ్రేట్ రాజా!

- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో ప్రభుత్వ నిబంధనలకు పాతర
- పీఏసీఎస్ లు, బ్యాంకుల్లో రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్
- బ్యాంకుల్లో కుదవపడిన మార్టిగేజ్ భూములను సైతం రిజిస్ట్రేషన్
- మీడియేటర్ల ద్వారా అవగాహన ప్రకారం ఆర్థిక బెనిఫిట్
- పీడీఎస్ రైస్ బిజినెస్ దారులు, మొరం, ఇసుక మాఫియా నుంచీ ముడుపులు
- నిజాయితీ ముసుగుతో స్మూత్ గా ఓ తహసీల్దార్ అక్రమాల బాగోతం ఇది

అక్షరదర్బార్, పరకాల : ఆయన ఓ తహసిల్దార్. హనుమకొండ జిల్లాలోని ఓ బార్డర్ మండలంలో పనిచేస్తున్నారు. తన పేరుకు తగినట్టుగానే పనుల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలను ఆర్థికంగా కాటేస్తున్నారు. అక్రమార్జనే తన లక్ష్యమైనప్పటికీ ఆ విషయం బయటకు కనపడకుండా నిజాయితీపరుడిననే ముసుగుతో స్మూత్ గా ముడుపులను గుంజుతున్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో అధికారాన్ని క్యాష్ చేసుకున్నట్లు తెలిసింది. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘా(పీఏసీఎస్)లు, బ్యాంకుల్లో రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. లోను అలర్ట్ వస్తున్నప్పటికీ నిబంధనలను పక్కనపెట్టి తన స్వప్రయోజనాల కోసం రుణం కలిగి ఉన్న వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. బ్యాంకుల్లో కుదువ పడిన మార్ట్ గేజ్ భూములను సైతం రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారాల్లో మీడియేటర్ల ద్వారా డీల్ కుదుర్చుకుని అవగాహన మేరకు ఫైనాన్షియల్ బెనిఫిట్ పొందుతున్నట్లు సమాచారం. శెత్వార్ వేరియేషన్, పార్టిషన్ డీడ్ రిజిస్ట్రేషన్లలో కూడా అందిన గాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నట్లు తెలిసింది. అంతేకాదు పీడీఎస్ రైస్ బిజినెస్ చేసే వ్యక్తులు, మొహరం, ఇసుక మాఫియా నుంచి కూడా ముడుపులు తీసుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు సమాచారం.

### - నో డ్యూ సర్టిఫికెట్ లేకుండా..

ఒక వ్యవసాయ భూమి యజమాని పీఏసీఎస్, బ్యాంకులో గాని తన వ్యవసాయ భూమిపై రుణం పొందితే ఆ విషయం వెంటనే ధరణి పోర్టల్ లోకి వచ్చేస్తుంది. సదరు రైతు ఆ వ్యవసాయ భూమిని అమ్మాక ఇతరుల పేర రిజిస్ట్రేషన్ చేయాలంటే రుణం చెల్లించి పీఏసీఎస్, బ్యాంకుల నుంచి నో డ్యూ సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఈ సర్టిఫికెట్ ను తహసిల్దార్ పరిశీలించాకే సదరు భూమి యజమాని వ్యవసాయ భూమిని కొనుగోలుదారు పేర రిజిస్ట్రేషన్ చేస్తారు. భూమి యజమాని రుణం చెల్లించకపోతే కొనుగోలుదారు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ముందు స్లాట్ బుకింగ్ చేసుకునే సమయంలోనే లోన్ అలెర్ట్ కనపడుతుంది. అయితే చట్ట సభలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజా ప్రతినిధులు గల ఈ మండలంలో తహసీల్దార్ మీడియేటర్ల ద్వారా అవగాహన కుదుర్చుకొని నిబంధనలను పక్కన పెడుతున్నట్లు తెలిసింది. ధరణి పోర్టల్ లో రుణం ఉన్నట్లు కనబడుతున్నప్పటికీ ఆయన తన స్వప్రయోజనాల కోసం నో డ్యూ సర్టిఫికెట్ ను పరిగణలోకి తీసుకోకుండా అధికారాన్ని ఉపయోగించి రుణం కలిగి ఉన్న భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేస్తున్నట్లు సమాచారం. బ్యాంకులో కుదరపడిన మార్ట్ గేజ్ వ్యవసాయ భూములను కూడా ఇలాగే నో డ్యూ సర్టిఫికెట్ లేకుండానే తన అధికారంతో రిజిస్ట్రేషన్ కానిస్తున్నట్లు తెలిసింది. రుణం కలిగి ఉన్న విస్తీర్ణంలోని కొంత భూమి రిజిస్ట్రేషన్ పేరుతో కూడా తెలివిగా ఈయన అక్రమ రిజిస్ట్రేషన్లు కానిస్తున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో కొందరు మీడియేటర్ల ద్వారా అవగాహన ప్రకారం విస్తీర్ణం లెక్కన ముడుపులను తీసుకుంటున్నట్లు సమాచారం. కొద్ది నెలల నుంచి ఇలాంటి రిజిస్ట్రేషన్లు సదరు తహసిల్దారు చేసినట్లు విశ్వసనీయ సమాచారం. శేత్వార్ వేరియేషన్ లో భాగంగా విస్తీర్ణం పెరిగిందని, కుటుంబ సభ్యుల పార్టిషన్ డీడ్ రిజిస్ట్రేషన్ వంటి వ్యవహారాల్లో కూడా సదరు తహసిల్దార్ అభ్యంతరం చెప్పి కాసులు తీసుకుని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిసింది. ఫలితంగా పార్టిషన్ డీడ్ రిజిస్ట్రేషన్ల వల్ల ప్రభుత్వ ఆదాయానికి కూడా గండి పడుతున్నట్లు సమాచారం.

### - అక్రమాలకు ప్రోత్సాహం

ఈ తహసిల్దార్ పనిచేస్తున్న మండలంలో పీడీఎస్ రైస్ దందా ఎక్కువగా జరుగుతోంది. పీడీఎస్ రైస్ బిజినెస్ కు ఈ మండలం అడ్డాగా మారింది. కొద్ది నెలల నుంచి టాస్క్ ఫోర్స్ పోలీసులు మండల పరిధిలోని అనేక గ్రామాల్లో పలుమార్లు దాడులు జరిపి పీడీఎస్ రైస్ నిలువలను స్వాధీనం చేసుకున్నారు. సదరు తహసిల్దార్ ప్రోత్సాహం వల్ల కొన్ని రేషన్ షాపుల డీలర్లు పీడీఎస్ రైస్ ను కార్డుదారులకు పంపిణీ చేయకుండా వ్యాపారులకు విక్రయిస్తున్నారని, తహసిల్దార్ కు అవగాహన ప్రకారం ముడుపులు ముడుతుండటం వల్లే ఇదంతా జరుగుతుందనేది ప్రచారంలో ఉంది. దీనికి తోడు ఈ మండలంలోని వివిధ గ్రామాల వద్ద మొరం, ఇసుక అక్రమ దందా అడ్డూ అదుపు లేకుండా నడుస్తుంది . ఈ వ్యవహారంలో కూడా తహసిల్దార్ కు ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు ఉండటం గమనార్హం. వీటన్నింటిపై తాజాగా ప్రభుత్వ నిఘా విభాగాలు సమాచారాన్ని సేకరించినట్లు తెలిసింది.

# పేద దళితులను ఆదుకోవాలి

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలి
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్
- హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష
- హాజరైన కలెక్టర్, కమిషనర్, ఉన్నతాధికారులు



అక్షరదర్బార్, హనుమకొండ: ప్రభుత్వ పథకాలు అర్హులైన షెడ్యూల్ కులాలకు చెందిన లబ్ధిదారులకు అందాలని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో షెడ్యూల్ కులాలకు అందిస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు అభివృద్ధి చెందే విధంగా రుణాలను అందించి ప్రోత్సహించాలన్నారు. సకాలంలో సబ్సిడీ రుణాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పేద దళితులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. న్యాయవిద్యను అభ్యసించే షెడ్యూల్డ్ కులాలకు చెందినవారికి ప్రభుత్వ సహాయం అందుతున్న విషయాన్ని పబ్లిసిటీ ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు.జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జాతీయ షెడ్యూల్డ్ కులాల రీసెర్చ్ అధికారి వరప్రసాద్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా, జిల్లా సంక్షేమశాఖ అధికారి శ్రీలత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఏసీపీలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# వీరుల త్యాగాలు మరువలేం

- స్వాతంత్ర సమర యోధుల కోసం ప్రత్యేక కార్యాలయం
- జమలాపురం కేశవరావు ఆడిటోరియం పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

అక్షరదర్బార్, హన్మకొండ: స్వాతంత్ర సమర యోధులను గౌరవించుకోవడం మనందరి కర్తవ్యమని, వారి త్యాగాలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. బాలసముద్రంలోని జమలాపురం కేశవ రావు ఆడిటోరియం భవనాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. స్వతంత్ర సమరయోధుల సేవలను గుర్తు చేస్తూ, వారికి ప్రత్యేకంగా కార్యాలయం కేటాయించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే వివరించారు. గణతంత్ర దినోత్సవం నాటికి ఈ భవనాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇది వరంగల్ జిల్లాలో స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకునే ఒక చారిత్రక కార్యమని పేర్కొన్నారు. అనంతరం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న వర్మీ కంపోస్ట్ తయారీ విధానాలను పరిశీలించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, సీఎంవోహెచ్ రాజిరెడ్డి, మున్సిపల్ ఈఈ సంతోష్ , ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత తెలంగాణకు కృషి చేయాలి

### పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి సురేఖ

అక్షరదర్బార్, హైదరాబాద్: డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలను జాగృతం చేసేందుకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వరంగల్ జిల్లా పోస్టర్‌ను మంత్రి సురేఖ శుక్రవారం సెక్రటేరియట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు పురుషోత్తం నారగోని, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ములుగు జిల్లా అధ్యక్షుడు రాజు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ, శ్రీనాథ్ పాల్గొన్నారు.